GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్




సంపుటి : 7 | సంచిక : 303 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం 07.05.2025 | పేజీలు : 3

# సైరన్ మోగుతుంది..

# బీ అలర్ట్







## యుద్ధ సన్నద్ధతపై కేంద్ర హోంశాఖ కీలక సమీక్ష

### నేడు 244 జిల్లాల్లో మాక్‌డ్రిల్స్

**టీ మీడియా,మే6,ఢిల్లీ బ్యూరో:**
భారత్-పాక్ మధ్య యుద్ధమేఘాలు కమ్ముకుంటున్న వేళ భారత్ చేపడుతున్న చర్యలతో పాక్ వణికిపోతోంది. ఏ క్షణమైన తమపైన భారత్ దాడి చేస్తుందని తీవ్రంగా భయపడుతోంది. అంతర్జాతీయంగా ఏకాకిగా మారడంతో ఎటూ పాలుపోని స్థితిలో పాక్ ఉంది. భారత్‌ను ఎదుర్కోలేమని తెలిసినా సరిహద్దులకు భారీగా సైన్యాన్ని తరలిస్తోంది. అటు చినాబ్ జల ప్రవాహాన్ని భారత్ ఆపేయడంతో పాక్‌లో జలాలు అడుగంటాయి. అక్కడ సాగు చేస్తున్న వరి, పత్తి పంటలకు తీవ్ర నష్టం సంభవిస్తోంది. అటు యుద్ధ సన్నద్ధతలో భాగంగా భారత్‌లో దేశవ్యాప్తంగా మాక్‌డ్రిల్స్ నిర్వహించనున్నారు. యుద్ధ సన్నద్ధతను పరిశీలించేందుకు ఈ మాక్ డ్రిల్స్ ఉపయోగపడతాయి.

1971 తర్వాత ఇలాంటి మాక్‌డ్రిల్ నిర్వహించడం దేశంలో ఇదే మొదటిసారి.యుద్ధ సన్నద్ధతపై కేంద్ర హోంశాఖ కీలక సమీక్ష నిర్వహించింది. హోంశాఖ కార్యదర్శి గోవింద్‌మోహన్ నేతృత్వంలో ఈ సమీక్ష చేసింది. సుమారు 244 జిల్లాల్లో మాక్‌డ్రిల్స్‌కు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులు సమీక్షిస్తున్నారు. ఈ మేరకు సమీక్షకు సివిల్ డిఫెన్స్ డీజీ, ఎన్డీఆర్ఎఫ్ డీజీ సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. బుధవారం అన్ని రాష్ట్రాల్లో సివిల్ మాక్‌డ్రిల్స్ చేయాలని నిన్న కేంద్రం ఆదేశించింది. కాగా, తాము సన్నద్ధతను సమీక్షించామని సమావేశం అనంతరం జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ సభ్యులు ఒకరు చెప్పారు. ఈ నేపథ్యంలో సరిదిద్దాల్సిన అంశాలను గుర్తించామని తెలిపారు.

**మాక్‌డ్రిల్స్‌లో**

**ఆరు కీలక అంశాలు**

ఇందులో మొదటిది యుద్ధ సైరన్లు మోగించడం, కమ్యూనికేషన్ నెట్‌వర్క్ల సన్నద్ధతను పరిశీలిస్తారు.రెండోది కంట్రోల్ రూమ్స్ సన్నద్ధత. మాక్‌డ్రిల్‌లో భాగంగా కంట్రోల్ రూమ్స్ ఎలా పనిచేస్తున్నాయి, వాటి సామర్థ్యాన్నీ అంచనా వేస్తారు.మూడోది పౌరులు, విద్యార్థులకు శిక్షణ. తమను తాము ఎలా రక్షించుకోవాలనే దానిపై శిక్షణ ఇస్తారు. సురక్షిత ప్రాంతాలకు ఎలా వెళ్లాలి, సైరన్లు మోగినప్పుడు ఎలా స్పందించాలి.నాలుగోది వైమానిక దాడి లేదా సాధారణ దాడి జరిగినప్పుడు జనాలు ఎలా ఖాళీ చేయించాలనేది ఉంటుంది. దాడి సమయంలో శత్రు విమానాలు గుర్తించకుండా ఉండేందుకు బ్లాక్ ఔట్ చర్యలు ఉంటాయి.ఐదో చర్యగా కీలక మౌలిక సదుపాయాలను కవర్ చేయడం ఉంటుంది. ముఖ్యంగా విద్యుత్ కేంద్రాలు, కమ్యూనికేషన్ టవర్లు, ఇంధన డిపోలు వంటి వాటిని కప్పేస్తారు. దీని కోసం నెట్స్, కవర్లు, ఆకుల వంటివి ఉపయోగిస్తారు.ఆరో చర్యగా అధిక రిస్క్ ఉండే ప్రాంతాల్లో ప్రజలను ఖాళీ చేయించే ప్రక్రియ ఉంటుంది. దీనికనుగుణంగా బంకర్ల వంటివి శుభ్రం చేసి సిద్ధంగా ఉంచారు.

**వెలుతూరు లేకుండా.. బ్లాక్ ఔట్..**




మాక్ డ్రిల్‌లో భాగంగా రేపు దేశవ్యాప్తంగా కీలక ప్రాంతాల్లో బ్లాక్‌ఔట్ చేస్తారు. యుద్ధం భయం ఉన్నప్పుడు ముఖ్యంగా వాయుమార్గాల్లో యుద్ధం జరిగే ముప్పు ఉన్నప్పుడు శత్రువు దృష్టి భూమిపై ఉండే వెలుతురుపై ఉంటుంది. నగరాల్లోని వెలుగుజిలుగులు, వాహనాల హెడ్‌లైట్లు, ఇళ్లలో వెలుతురు టార్గెట్లుగా మారుతాయి. ఈ ప్రమాదాన్ని నివారించేందుకు బ్లాక్‌ఔట్ చేస్తారు. బ్లాక్‌ఔట్ ఆదేశాలు జారీచేసినప్పుడు ఇళ్లలో లైట్లన్నీ ఆర్పేయాలి, కిటికీలపై నల్లటి పరదాలు వేయాలి, వాహనాల హెడ్‌లైట్స్‌పై నల్లటి కవర్ వేయాలి, వీధి దీపాలు కూడా కొంత సమయం వరకు ఆర్పేస్తారు.యుద్ధమంటూ సంభవిస్తే ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ సన్నద్ధమవుతోంది. ముందు జాగ్రత్త చర్యగా బెంగాల్ జల్పాయిగురి ప్రాంతంలో చీటా హెలికాప్టర్‌ను దింపింది. ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కు ఉన్న అవకాశాలను ఎయిర్‌ఫోర్స్ సిబ్బంది పూర్తిగా పరిశీలించారు. అటు ఎయిర్‌ఫోర్స్ పోలీస్ కూడా రంగంలోకి దిగింది. మాక్ డ్రిల్స్‌లో భాగంగా దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో రిహార్సల్స్ నిర్వహించారు. వైమానిక దాడుల సమయంలో హెచ్చరిక వ్యవస్థల పనితీరును పరిశీలించడం మాక్ డ్రిల్స్ ప్రధాన ఉద్దేశం. ఇందులో ఎయిర్‌ఫోర్స్-మిలటరీ మధ్య సమన్వయం ఉంటుంది. వివిధ యంత్రాంగాల స్థాయిలో దేశవ్యాప్తంగా అందరి ప్రమేయం ఇందులో ఉంది. ఎమర్జెన్సీ సిబ్బందికే కాకుండా సాధారణ ప్రజలకు కూడా శిక్షణ ఉంటుంది. హైదరాబాద్ లోని.. సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్‌బాగ్ డిఆర్ డిఎ , మౌలాలిలోని ఎన్ ఎఫ్ సి లో డిఫెన్స్ బృందాలు మాక్‌డ్రిల్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు మాక్ డ్రిల్ ప్రారంభమవుతుంది. 1971 తర్వాత దేశంలో ఇలాంటి మాక్ డ్రిల్స్ నిర్వహించడం ఇదే మొదటిసారి. 33 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 250 చోట్ల ఈ మాక్ డ్రిల్స్ చేపడతారు. యూపీలోని అన్ని జిల్లాల్లో మాక్‌డ్రిల్స్ నిర్వహిస్తారు. మహారాష్ట్రలో తీర ప్రాంతాల్లో, మధ్యప్రదేశ్‌లో ఐదు నగరాల్లో మాక్‌డ్రిల్స్ ఉంటాయి. మాక్ డ్రిల్స్

పాకిస్థాన్‌పై భారత్ ప్రతీకార దాడులు చేయవచ్చనే అంచనాలు నెలకొన్న తరుణంలో కేంద్ర హోంశాఖ రాష్ట్రాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. పాక్ కూడా ప్రతిదాడికి దిగితే అందుకు ముందుగానే రాష్ట్రాలను సిద్ధం చేస్తోంది. సమాచార మంత్రిత్వ శాఖ వివరాల ప్రకారం, ఎయిర్-రెయిడ్? హెచ్చరిక సైరెన్ల గురించి, ప్రతికూల పరిస్థితుల్లో పౌరులకు వారిని వారు ఎలా కాపాడుకోవాలో ట్రైనింగ్ ఇవ్వడం, బంకర్లు- ట్రెంచ్?లను శుభ్రం చేసుకునే సన్నద్ధతపై మాక్? డ్రిల్స్ ఉంటాయి. అంతేకాకుండా క్రాష్? బ్లాకౌట్స్?, కీలకమైన ప్లాంట్లు, ఇన్?స్టాలేషన్ల వద్ద ముందస్తుగా శత్రువులకు దొరకకుండా జాగ్రత్త పడటం, అత్యవసర సమయంలో మనుషులను తరలించే ప్రణాళికలు గురించి ఈ డ్రిల్స్ ఉంటాయి.

# ఓబుళాపురం మైనింగ్ కేసులో...

# తుది తీర్పు

- గాలి సహా ఐదుగురికి శిక్ష ఖరారు
- సబిత ఇంద్రారెడ్డికి ఊరట

**టి మీడియా,మే6, హైదరాబాద్ బ్యూరో :**
అనంతపురం జిల్లా ఓబుళాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు తుది తీర్పు వెలువరించింది. గాలి జనార్ధన్‌రెడ్డి సహా ఐదుగురిని దోషులుగా తేల్చింది. ఏ2 గాలి జనార్ధన్‌రెడ్డిని దోషిగా తేల్చిన సీబీఐ కోర్టు ఏడేళ్ల జైలుశిక్ష విధించింది. దోషులు అందరికీ ఏడేళ్ల జైలుశిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తున్నట్లు పేర్కొంది.ఏ3 వీడీ రాజగోపాల్‌ను, ఏ4 ఓఎంసీ కంపెనీని, ఏ7 మెఫజ్ అలీఖాన్‌ను సీబీఐ కోర్టు దోషిగా తేల్చింది. వీడీ రాజగోపాల్‌కు అవినీతి నిరోధక చట్టం కింద నాలుగేళ్ల జైలుశిక్ష ఖరారు చేసింది. ఏ4 ఓఎంసీ కంపెనీని దోషిగా తేల్చిన సీబీఐ కోర్టు, రూ.లక్ష, రూ.లక్ష చొప్పున రూ.2 లక్షల జరిమానా విధించింది. సబితా ఇంద్రారెడ్డిని నిర్దోషిగా తేల్చింది. 2004-2009 మధ్య గనులశాఖ మంత్రిగా సబిత పని చేశారు. సబితతో పాటు విశ్రాంత ఐఏఎస్ కృపానందంను నిర్దోషిగా తేలుస్తూ సీబీఐ కోర్టు తీర్పు ఇచ్చింది. ఓఎంసీ కేసు విచారణ దశలోనే ఏ5 లింగారెడ్డి మృతి చెందారు. 2022లో ఏ6 శ్రీలక్ష్మిని తెలంగాణ హైకోర్టు కేసు నుంచి డిశ్చార్జి చేసింది.15 సంవత్సరాల తరువాత తుది తీర్పు: ఓబుళాపురం మైనింగ్ కేసులో 15 ఏళ్ల తర్వాత తుది తీర్పు వచ్చింది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీలో అక్రమణలు, అక్రమ మైనింగ్‌పై 2009లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి మేరకు కేంద్రం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. ఓఎంసీ అక్రమణలు, అక్రమ మైనింగ్‌పై 2009లో సీబీఐ కేసు నమోదు చేసింది.ఓఎంసీ కేసులో 2011లో మొదటి ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఛార్జిషీట్‌లో గాలి జనార్దన్‌రెడ్డి, గాలి జనార్దన్‌రెడ్డి వ్యక్తిగత సహాయకుడు మెఫజ్ అలీఖాన్, అప్పటి మంత్రి సబితా ఇంద్రారెడ్డి, వీడీ రాజగోపాల్, కృపానందం, బీవీ శ్రీనివాసరెడ్డి పేర్లు చేర్చింది. మొత్తం 4 అభియోగపత్రాల్లో 9 మందిని నిందితులుగా చేర్చింది.ఓబుళాపురం మైనింగ్ కేసు విచారణను సుప్రీంకోర్టు పర్యవేక్షిస్తూ మే నెలలోగా పూర్తి చేయాలంటూ గడువు విధించడంతో గత నెలలో వాదనలు ముగిసాయి. విచారణ దశలోనే ఏ5 లింగారెడ్డి మృతి చెందారు. 2022లో తెలంగాణ హైకోర్టు ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మిని కేసు నుంచి డిశ్చార్జి చేసింది. తాజాగా సీబీఐ కోర్టు సబితా ఇంద్రారెడ్డిని, విశ్రాంత ఐఏఎస్ కృపానందంను నిర్దోషిగా తేల్చింది. మిగిలిన నిందితులకు సంబంధించి సీబీఐ కోర్టు నేడు తీర్పు వెలువరించి, శిక్షలను ఖరారు చేసింది.సబితా




ఇంద్రారెడ్డి స్పందన : ఓబుళాపురం మైనింగ్ కేసులో తనను సీబీఐ కోర్టు నిర్దోషిగా ప్రకటించడంపై ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తనను నిర్దోషిగా ప్రకటించిన న్యాయ వ్యవస్థకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కేసు విషయంలో పన్నెండున్నరేళ్ల క్రితం కన్నీళ్లతో కోర్టు మెట్లు ఎక్కానని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు. ఎన్ని అపవాదులు వచ్చినా తన నియోజకవర్గ ప్రజలు మాత్రం తనకు అండగా నిలిచారని అన్నారు. ఇన్నేళ్లుగా నేను పడిన అవమానాలు, ప్రతిపక్షంలో ఉన్నవారు నన్ను అవినీతిపరురాలినని, జైలుకు పోతానని మాటలు అంటుంటే ఎంతో బాధపడ్డానని అన్నారు. అలా ప్రచారం చేసినా నా జిల్లా ప్రజలు, నియోజకవర్గం ప్రజలు నాపై సంపూర్ణంగా విశ్వాసం ఉంచారని తెలిపారు. ఇన్నేళ్లుగా నాతో పాటు ఉండి ధైర్యం చెప్పిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.2

# ఆర్టీసీ కార్మికుల సమ్మె వాయిదా

- మంత్రి పొన్నం ప్రభాకర్‌తో జేఏసీ చర్చలు




**టి మీడియా,మే6, హైదరాబాద్ బ్యూరో :**
ఆర్టీసీ కార్మికులు తలపెట్టిన సమ్మె వాయిదా పడింది. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఆర్టీసీ జేఏసీ చర్చలు సఫలం అవ్వడంతో సమ్మె వాయిదా పడింది. ఉద్యోగుల సమస్యలపై ముగ్గురు ఐఏఎస్ అధికారుల కమిటీని ఏర్పాటు చేశారు. నవీన్ మిత్తల్, లోకేష్ కుమార్, కృష్ణభాస్కర్‌తో కమిటీ ఏర్పాటు చేస్తూ జీవో విడుదల చేశారు. ఉద్యోగ సంఘాలతో చర్చించి సమస్యల పరిష్కారం సూచించనుంది. వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.

**మళ్లీ సమ్మెకు దిగుతాం**

సమ్మె కొంతకాలం వాయిదా వేయాలని నిర్ణయించామని ఆర్టీసీ జేఏసీ ప్రకటించింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్టీసీ సమ్మెను వాయిదా వేస్తున్నామని, సమస్యలు పరిష్కరించకపోతే మళ్లీ సమ్మెకు దిగుతామని వెల్లడించింది. ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరామని, ప్రైవేటు విద్యుత్ బస్సుల గురించి ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని, ప్రభుత్వమే విద్యుత్ బస్సులు కొని ఆర్టీసీకి ఇచ్చేలా చర్యలు చేపడతామని అన్నారు. కారుణ్య నియామకాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని, సింగరేణి మాదిరిగా రెగ్యులర్ ప్రాతిపదికన కారుణ్య నియామకాలు చేపట్టాలని చెప్పామని, విశ్రాంత ఉద్యోగుల బకాయిలపై సానుకూలంగా స్పందించారని తెలిపారు. వేతన సవరణ గురించి సానుకూలంగా స్పందించారని, ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంపై సుదీర్ఘంగా చర్చించామని అన్నారు.

"సమ్మె కొంతకాలం వాయిదా వేయాలని నిర్ణయించాం. ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్టీసీ సమ్మెను వాయిదా వేస్తున్నాం. సమస్యలు పరిష్కరించకపోతే మళ్లీ సమ్మెకు దిగుతాం. ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరాం. ప్రైవేటు విద్యుత్ బస్సుల గురించి ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ప్రభుత్వమే విద్యుత్ బస్సులు కొని ఆర్టీసీకి ఇచ్చేలా చర్యలు చేపడతామన్నారు. వేతన సవరణ గురించి సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంపై సుదీర్ఘంగా చర్చించాం.- ఆర్టీసీ జేఏసీతమ డిమాండ్ల సాధన కోసం సమ్మె చేయాలని ఇటీవల టీజీఎస్ఆర్టీసీ ఐకాస నేతలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నెల 6వ తేదీ అర్ధరాత్రి వరకు చర్చలకు ఆహ్వానం రాకపోతే మే 7వ తేదీ నుంచి సమ్మెకు దిగుతామని ప్రకటించారు. ఈ క్రమంలోనే సోమవారం భారీ కవాతు సైతం నిర్వహించారు. ఆర్టీసీ

మిగతా 2లో..




# వాట్సాప్ వైద్యం

## గర్భంలోనే కవలలు మృతి

### ప్రైవేటు ఆసుపత్రి వైద్యురాలి నిర్వాకం

3లో..

# అప్పులు తప్పుల గురించి తెలియాలి కదా?

- మంత్రి శ్రీధర్ బాబు




**టి మీడియా,మే6, హైదరాబాద్:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ముక్కు సూటి మనిషి అని.. గత ప్రభుత్వం చేసిన తప్పుల అప్పుల వల్ల ఇబ్బంది పడుతున్నామని ముఖ్యమంత్రి మాట్లాడారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

3లో..

# ధూమపానానికి యువత బానిస

- పర్యవేక్షణలో అధికారులు విఫలం

**టీ మీడియా, మే 6, వనపర్తి బ్యూరో :**
రోజురోజుకు ధూమపానానికి బానిస అవుతున్న యువత వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రధాన ఏరియాలో టిఫిన్ సెంటర్, టీ కొట్టులో కూర్చొని ధూమపానం చేస్తున్న యువత. నలుగురికి చెప్పవలసిన ప్రభుత్వ అధికారులలోను అదే తీరు కార్యాలయంలోని బాత్రూంలో, కాలి ప్రదేశాలలో ఎక్సైజ్ , పోలీస్ ,రెవెన్యూ, పౌర సరఫరాల శాఖ, మున్సిపాలిటీ, ఆర్టీసీలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు కూడా ధూమపానం చేస్తున్నారు. పర్యవేక్షణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ధూమపానానికి, మద్యానికి అలవాటు పడ్డ యువత 30-40 ఏళ్లకే ఆరోగ్యం పాడు చేసుకుంటున్నారు. ధూమపానానికి అలవాటు పడ్డా భర్తలో తీరు మారక కొందరు భార్యలు పుట్టింటికి పోతున్నారు. కొందరు భర్తలు చనిపోవడంతో భార్య కుటుంబాన్ని పోషించు కుంటున్నారు. దీంతో వితంతు మహిళలు రోజురోజుకు పెరిగిపోతున్నారు. సిగరెట్ లో ఉండే హానికరమైన పదార్థాలతో రోగాల పలు అవుతున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న మర్రికుంట కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణం, రాజీవ్ చౌరస్తా, పానగల్ రోడ్డు, గోపాల్పేట రోడ్డు, కొత్తకోట రోడ్డు లో ప్రధాన టీ దుకాణాలలో విచ్చలవిడిగా యువత పరదా చాటున ధూమపానం చేస్తున్నారు. దుకాణదారులు 15 సంవత్సరాల పిల్లలకు కూడా సిగరెట్లు విక్రయిస్తూ ఆదాయం చేసుకుంటున్నారు . తమ పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారని, ఏం చేస్తున్నారని పట్టించుకోవడంలో కూడా పూర్తిగా విఫలమయ్యారు. దాంతో తమ కళ్ళముందే తమ కుమారులు మరణిస్తే ఆ తల్లిదండ్రుల బాధ వర్ణతీరం. ధూమపానం అనేది ఒక వ్యసనం. ఇది శారీరక, మానసిక ఆరోగ్యాలను ప్రభావితం చేసే ఒక అలవాటు. ధూమపానం మానేయడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి,






### హానికర ప్రభావాలు

ధూమపానం గుండె జబ్బులు, ఊపిరితిత్తుల వ్యాధులు, క్యాన్సర్, ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ధూమపానం ఆందోళన, డిప్రెషన్, ఇతర మానసిక రుగ్మతలకు దారితీస్తుంది. ధూమపానం వల్ల ఇతరులు అనారోగ్యానికి గురవుతారు ఇది సమాజంపై ఆర్థికంగా, సామాజికంగా ప్రతికూల ప్రభావం చూపుతుంది.

### మానేయడం ఎలా

ధూమపానం చేయకుండా ఉండటానికి కఠినంగా ఉండటం, ధూమపానం చేయాలనుకునే కోరికలను నిరోధించడం. ధూమపానం మానేయడానికి ఒక డాక్టర్ లేదా చికిత్స నిపుణుడి నుండి సహాయం తీసుకోవడం. తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం, ధూమపానం మానేయడానికి ఇతరుల నుండి సహాయం, మద్దతు పొందాలి. ధూమపానం మానేయడానికి నికోటిన్ ప్యాచెస్, మందులు లేదా ఇతర చికిత్సలు ఉపయోగించడం. ధూమపానం మానేయడానికి యోగా, లోతైన శ్వాస, ఇతర సడలింపు పద్ధతులను ఉపయోగించాలి. ధూమపానం మానేయడానికి చాలా కష్టం అని గుర్తుంచుకోండి. కానీ మీరు దీన్ని చేయగలుగుతారని నమ్మండి. ధూమపానం మానేయడానికి సహాయం కోసం వైద్యుడిని సంప్రదించాలి.

### సిగరెట్లో ఉండే రసాయనాలు

సిగరెట్ తాగడం ఆరోగ్యానికి హానికరం అని అందరికీ తెలుసు. అయినప్పటికీ, చాలామంది ఈ వ్యసనాన్ని వదిలిపెట్టడం లేదు. సిగరెట్లో ఉండే భయంకరమైన రసాయనాల గురించి తెలిస్తే మాత్రం ఎవరూ దాని జోలికి పోరు. నిజానికి, సిగరెట్ పొగలో శవాలను భద్రపరచడానికి వాడే ఫార్మాల్డిహైడ్ వంటి విషపూరిత రసాయనం ఉంటుంది. అంతేకాదు బాత్రూమ్ శుభ్రం చేయడానికి ఉపయోగించే అమ్మోనియా కూడా కలుపుతారు. ఎలుకలను చంపడానికి వాడే ఆర్సెనిక్, బ్యాటరీలలో ఉండే కాడ్మియం, వాహనాల నుంచి వెలువడే ప్రాణాంతకమైన కార్బన్ మోనాక్సైడ్ వంటివి కూడా సిగరెట్ పొగలో ఉంటాయి. నల్లి మందుల్లో వాడే నాఫ్తలీన్, రాకెట్ ఇంధనంలో ఉపయోగించే మెథనాల్, పురుగు మందులలో ఉండే నికోటిన్, రోడ్లు వేయడానికి వాడే టార్, పెయింట్ తయారీలో అవసరమయ్యే టొలుయూన్ వంటి ప్రమాదకరమైన రసాయనాలు కూడా సిగరెట్లలో ఉంటాయి. ఇప్పుడు డిసైడ్ చేసుకోండి. ఇకపై సిగరెట్ తాగుతారా? తాగి మీ కుటుంబాన్ని, మీ జీవితాన్ని నాశనం చేసుకుంటారా ఆలోచించండి ముఖ్యంగా యువత ఆలోచించాలి.

### ధూమపాన నిషేధ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

సిగరెట్లు ఇతర పొగాకు ఉత్పత్తులు ( వాణిజ్యం, ఉత్పత్తి, సరఫరా, పంపిణీ ప్రకటనల నిషేధం నియంత్రణ) చట్టం 2003 లోని సెక్షన్ (4) బహిరంగ ప్రదేశాల్లో ధూమపానాన్ని నిషేధిస్తుంది . ఈ చట్టాన్ని ఉల్లంఘిస్తే జరిమానా విధించాలి. ధూమపాన నిషేధ చట్టం- 2003ను పకడ్బందీగా అమలు చేసేందుకు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు కృషి చేయాలి. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం జరగకుండా ఉండేందుకు జిల్లా వైద్య, ఆరోగ్య, పోలీస్, మునిసిపల్, హెల్త్, జిల్లా విద్యాశాఖ తదితర అధికారులతో జిల్లా స్థాయి, మండల స్థాయి ఎన్ఫోర్స్మెంట్ బృందాలను బహిరంగ ప్రదేశాల్లో బీడీలు, సిగరెట్లు తాగితే యాక్టు ప్రకారం జరిమానా విధించాలి. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేసే వారిని గుర్తించి చలానా రాయడమే కాకుండా యాక్టు ప్రకారం జైలు శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలి అన్ని విద్యాలయాల్లో, ప్రభుత్వ కార్యాలయ పరిసరాల్లో బహిరంగ ప్రదేశాలలో జరిమానా బోర్డులు ఏర్పాటు చేయాలి.



## ఎస్ డబ్ల్యు ఎఫ్ ఆధ్వర్యంలో సన్మానం

**టీ మీడియా, మే 6, వనపర్తి బ్యూరో :**
33 సంవత్సరాలు పైబడి కండక్టర్లుగా విధులు నిర్వహించి ఏడిసి లుగా ప్రమోషన్ పొంది వివిధ డిపోలకు వెళుతున్న సందర్భంగా టీజీఎస్ఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ వనపర్తి డిపో కమిటీ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగినది. ఇటీవల టిఎస్ఆర్టిసి మహబూబ్ నగర్ రీజియన్ పదోన్నతులు విడుదల చేసినది అందులో భాగంగా వనపర్తి డిపో నుండి పదిమంది కండక్టర్లు ఒక డ్రైవర్ కు ప్రమోషన్ రావడం జరిగింది వీరందరూ దాదాపు 33 సంవత్సరంలో కండక్టర్గా విధులు నిర్వహించి కంట్రోలర్ గా ప్రమోషన్ పొంది పోతున్న సందర్భంగా టిఎస్ఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ వనపర్తి డిపో కమిటీ ఈరోజు రిలీవ్ అయిపోతున్న సందర్భంగా వారిని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బాల్ రెడ్డి మెకానికల్ ఫోర్ మెన్ దేవేందర్ టిఐ సాయి రెడ్డి డీసీ పి వి స్వామి ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్డబ్ల్యుఎఫ్ డిపో కార్యదర్శి సి.నాగేశ్వర్, ప్రచార కార్యదర్శి గోవర్ధన్, కోశాధికారి కే కురుమయ్య, కంట్రోలర్లు రాములు, ఎంఎన్ రావు, ఆంజనేయులు, బద్రి నాయక్, రవి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




## కోలన్ హన్మంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**టీ మీడియా,మే 6, మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నరెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కోలన్ శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి, యువజన నాయకులు బొంగునూరి కిశోర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, కార్పొరేషన్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఐ ఎన్ టి యు సి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మరియు కార్యకర్తలు మరియు అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమ్మె వాయిదా

(మొదటిపేజీ తరువాయి..)

కార్మిక సమస్యల పరిష్కారం కోసం మే 7న తెల్లవారుజాము నుంచి సమ్మెకు పిలుపునిచ్చినట్లు ఐకాస చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ ఎం. ధావన్ వెల్లడించారు.




**ఆర్టీసీ ఉద్యోగుల డిమాండ్స్**

ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని వారు డిమాండ్? చేశారు. గత 2023లో అధికారంలో ఉన్న బీఆర్?ఎస్? ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులను విలీనం చేస్తున్నట్లు గెజిట్ ముద్రించిందని తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విలీనం చేస్తామని వారి మేనిఫెస్టోలో పెట్టి హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. 17 నెలలు గడుస్తున్నా ఉద్యోగుల విలీనం జరగలేదన్నారు. ఆర్టీసీలో ట్రేడ్ యూనియన్లను పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినా నేటికి ఆ హామీ అమలు జరగలేదన్నారు. 2017 వేతన సవరణ జరిపినా ఉద్యోగులకు రావలసిన బకాయిలు నేటికీ చెల్లించలేదని, వేతన సవరణ పాక్షికంగానే జరిగిందని, కొత్త అలవెన్సులు అమలులోకి రాలేదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఫేమ్ పథకం ద్వారా ఆర్టీసీలకు ఎలక్ట్రిక్ బస్సులను అద్దె బస్సులుగా సరఫరా చేస్తోందని దీనివల్ల ఆర్టీసీ ఉనికికి ప్రమాదం ఏర్పడిందని తెలిపారు. ఈ ఎలక్ట్రిక్ బస్సులను ఆ పథకం ద్వారా ప్రత్యక్షంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్టీసీకి అందజేయాలని కోరారు. డ్రైవర్లు, కండక్టర్లు చిన్న చిన్న తప్పిదాలకు కూడా ఉద్యోగం పోగొట్టుకోవలసిన దుస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.

**కార్మికులపై భారం**

మహాలక్ష్మి పథకంలో జరుగుతున్న చిన్న చిన్న తప్పిదాలకు అనేకమంది కండక్టర్లు ఉద్యోగాలు పోగొట్టుకున్నారని తెలిపారు. బ్రీత్ ఎనలైజర్ టెస్ట్?లో సాంకేతిక లోపాలున్న పరికరాన్ని పరీక్షలో ఉపయోగిస్తూ డ్రైవర్ల తప్పిదం లేకపోయినా ఉద్యోగాల నుంచి యాజమాన్యం తొలగిస్తోందన్నారు. 2014 నుంచి నేటివరకు సుమారు 17 వేల మంది ఉద్యోగులు రిటైర్ అయ్యారని వారి స్థానంలో కొత్తవారిని నియమించకపోవటం వలన ఇప్పుడున్న కార్మికులపై అత్యధిక పనిభారం పడుతోందన్నారు. మహిళా కండక్టర్లు అర్ధరాత్రి డ్యూటీ దిగి ఇంటికి వెళ్లలేని పరిస్థితులు ఏర్పడ్డాయని వెల్లడించారు.

## తింటే ప్రాణాలతో ఉంటామా?

- కుళ్లిన మాంసం, బూజు పట్టిన వస్తువులు
- హెూటళ్లలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

**టి మీడియా,మే6,వరంగల్ :**
కుళ్లిన మాంసం, బూజుపట్టి చెడిపోయిన రొయ్యలు, కాలం చెల్లిన పాలు ఇవీ వరంగల్?, హనుమకొండ హెూటళ్లలో కనిపించిన హానికరమైన ఆహార పదార్థాలు. రాష్ట్ర ఆహార భద్రత కమిషనర్ ఆర్?.వి.కర్ణన్? ఆదేశాల మేరకు సోమవారం టాస్క్?ఫోర్స్? టీం హెడ్?, జోనల్? అసిస్టెంట్? ఫుడ్? కంట్రోలర్? వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో ఆహార భద్రత అధికారుల బృందం హనుమకొండ నగరంలో ఖరీదైన హెూటళ్లలో సోమవారం ఆకస్మిక తనిఖీలు చేశాయి. ఇటువంటి హానికారక ఆహారపదార్థాలు బయటపడ్డాయి.



### కాలం చెల్లిన ఐస్ క్రీములు

నయీంనగర్లోని ఫుడ్ ఆన్ ఫైర్, నక్కలగుట్టలోని ల్యాండ్?మార్క్ రెస్టారెంట్లలో రూ.45వేలు కలిగిన 32 కిలోల నిల్వ చేసిన కుళ్లిన మాంసం, హానికర రంగులు కలిపిన చికెన్?ను గుర్తించారు. పాడైన రొయ్యలు ప్లాస్టిక్? కవర్లలో నిల్వ చేశారు. ఎన్ని రోజుల నుంచి నిల్వ చేస్తున్నారో తేలీదు కానీ అవి కవర్లలో బూజు పట్టి ఉన్నాయి. ఫంగస్?తో కాలీఫ్లవర్?, క్యాబేజీ వంటి కూరగాయను పరిశీలించారు. కాలం చెల్లిన ఐస్? క్రీములు, పాల ప్యాకెట్లు, మసాల ప్యాకెట్లు, కార్న్, కొబ్బరి పొడి ఉన్నాయి.

### మోతాదుకు మించి హానికరమైన రసాయనాలు

బిర్యాని, ఇతర ప్రాసెస్ ఫుడ్ తయారీలో మోతాదును మించి హానికరమైన రసాయనాలతో కూడిన రంగులను వాడటం తనిఖీల్లో బయటపడింది. ఎఫ్ఎస్ఎస్ 2006 చట్టాన్ని ఉల్లంఘించినందుకు నిర్వాహకులకు ఫుడ్ సేఫ్టీ టాస్క్ఫోర్స్ హెడ్ జ్యోతిర్మయి నోటీసులు జారీ చేశారు. స్వాధీనం చేసుకున్న ఆహార పదార్థాలను ధ్వంసంచేశారు. కొన్నిఆహారనమూనాలుతీసిహైదరాబాద్లోని ప్రయోగశాలకు పంపించారు. ప్రయోగశాల ఫలితాల ఆధారంగా కేసులు నమోదు చేస్తామని జ్యోతిర్మయి హెచ్చరించారు. తనిఖీల్లో టాస్క్ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్



రోహిత్‌రెడ్డి, స్వాతి, శ్రీశికల బృందం పాల్గొన్నారు.



## ఆటో బోల్తా కూలీలకు గాయాలు

**టి మీడియా,మే6,పార్వతీపురం(మన్యం) :**
దినసరి కూలీలతో వెళుతున్న ఆటో అదుపుతప్పి బోల్తాపడటంతో పలువురు కూలీలకు గాయాలైన ఘటన మంగళవారం మన్యం జిల్లా పార్వతీపురం రూరల్లో జరిగింది. మండలంలోని పెద్దమరికి గ్రామం నుంచి కారాడవలస వెళుతున్న ఆటో మార్గమధ్యంలోని కృష్ణపల్లి గ్రామ శివారు మలుపు వద్ద అదుపుతప్పి పంట పొలాల్లో బోల్తా పడింది. ఈ ఘటనలో ఆటో నుజ్జునుజ్జయింది. ఎప్పటిలాగానే పెద్దమరికి దినసరి కూలీలు సిమెంట్ పని నిమిత్తం కారడవలసకు ఆటోలో వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను 108 సహాయంతో పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరిలో ఒకరి కుడి కాలికి తీవ్రంగా గాయాలైనట్లు తెలుస్తుంది. సంఘటనపై రూరల్ ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.






## హెూటళ్లు పరిశుభ్రత పాటించాలి

**టీ మీడియా, మే 6, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లాలోని హెూటళ్లు, అల్పాహార కేంద్రాల్లో పరిశుభ్రత పాటించాలని ఆహార భద్రత ఇంచార్జి అధికారి డా. రామచంద్ర రావు హెచ్చరించారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని ఒక ఉడిపి హెూటల్లో ఇడ్లీ లో జెర్రీ శీర్షికన వచ్చిన వార్తకు స్పందించి ఉడిపి హెూటల్ ను తనిఖీ చేశారు. నిబంధన ప్రకారం పరిశుభ్రత లేకపోవడంతో నోటీస్ జారీ చేస్తున్నట్లు తెలిపారు. హెూటళ్లు, అల్పాహార కేంద్రాల్లో పరిశుభ్రత పాటించాలని లేని పక్షంలో లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## బీహార్‌లో ఉద్రిక్తత

**టి మీడియా,మే6,పాట్నా:**
బీహార్‌లో ఉద్రిక్తత నెలకొంది. ఆ రాష్ట్ర సీఎం ఇంటి ముట్టడికి యత్నించిన టీచర్ అభ్యర్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేపట్టారు. ఆందోళకారులను బలవంతంగా ఈడ్చి వ్యాన్‌లో పడేశారు. నిరసనలో పాల్గొన్న మహిళా అభ్యర్థులపై కూడా పోలీసులు లాఠీచార్జ్ చేశారని ఆందోళనకారులు ఆరోపిస్తున్నారు. ఆ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ టీచర్ ఉద్యోగులను భర్తీ చేయడానికి.. 87,774 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే ఇటీవల ప్రకటించిన ఫలితాల్లో 66,000 పోస్టులకు మాత్రమే రిజల్ట్ విడుదల చేసింది. ఇంకా మిగిలిన 21,000 పోస్టుల ఫలితాలు విడుదల చేయాలని పాట్నాలో 50రోజులుగా ఆందోళనకారులు నిరసన దీక్ష చేపట్టినా ఆ రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందనలేకపోవడంతో.. తాజాగా మంళవారం సీఎం నితిన్ ఇంటి ముట్టడికి నిరసనకారులు పిలుపునిచ్చారు. దీంతో భారీయెత్తున ర్యాలీగా బయలుదేరి..సీఎం ఇంటి ముట్టడికి యత్నించారు. అప్రమత్తమైన పోలీస్ బలగాలు..నిరసన కారులను నిలువరించే ప్రయత్నం చేశాయి. కానీ పరిస్థితి అదుపు తప్పడంతో లాఠీలకు పోలీసులు పని చెప్పారు. ఆందోళనకారులపై లాఠీఛార్జ్ చేసి చెదరగొట్టారు. పలువురిని అదుపులోకి తీసుకొని స్థానిక పీఎస్‌కు తరలించారు అధికారులు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధితులకు అందించిన ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్


**టీ మీడియా, మే 6, వనపర్తి బ్యూరో :**
అసదుద్దీన్ ఓవైసీ అక్బరుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు రియాజ్ ఉల్ ఎఫ్ అండ్ డి సహకారంతో మున్సిపాలిటీ 9వ వార్డు చెందిన టి. నాగలక్ష్మికి సిఎం రిలీఫ్ ఫండ్ కింద 9000/- రూపాయల, 11వ వార్డు చెందిన మొహమ్మద్ అబ్దుల్ బసీద్ కి 25000/- రూపాయలు మంజూరు చేయించి చెక్కును అందించిన ఎంఐఎం పార్టీ పెబ్బేరు మండల అధ్యక్షుడు ఎం.డి అఫ్రోజ్ ఈ సందర్భంగా లబ్ధిదారులు అసదుద్దీన్ ఓవైసీని అక్బరుద్దీన్ ఓవైసీని ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ మండల ఉప అధ్యక్షుడు జకీర్,జనరల్ సెక్రెటరీ అమెర్, జాయింట్ సెక్రటరీ మస్తాన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## టీ మీడియా కథనానికి స్పందించిన వైద్యశాఖ అధికారులు

వనపర్తి జల్లాలో ప్రైవేట్ ఆస్పత్రులు ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదు. ఇష్టానుసారంగా రోగుల నుంచి ఫీజులు వసూలు చేస్తూ లక్షల రూపాయలు దండు కుంటున్నారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్టుకు వ్యతిరేకంగా ఆస్పత్రుల నిర్వాహకులు డబ్బు సంపాదనే ధ్యేయంగా రోగుల నుంచి ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శలు వస్తున్నాయి. యాక్టు ప్రకారం ఆస్పత్రులు, డయాగ్నోస్టిక్ సెంటర్లలో అందిస్తున్న వైద్య సేవలు, టెస్టులు, వాటి ధరల వివరాలను ఆస్పత్రి ఆవరణలో బోర్డుపై తెలుగులో రాసి ప్రదర్శించాలి. పదుల సంఖ్యలో మాత్రమే యాక్టు ప్రకారం ఫీజుల వివరాలను ప్రదర్శిస్తున్నారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల పేరుతో ఆస్పత్రుల యాజమాన్యాలు యాక్టు నిబంధనలను పట్టించుకోకుండా అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నాయి. అనే టీ మీడియా కథనానికి స్పందించిన వనపర్తి జిల్లా డీఎంహెచ్ఓ ఏ.శ్రీనివాస్ మంగళవారం కొత్తకోట లోని శ్రీలక్ష్మి నర్సింగ్ హెూమ్ ను సందర్శించి హాస్పిటల్ రికార్డులను పరిశీలించి ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇబ్బంది కల్గించకుండా క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ అనుగుణంగా చార్జెస్ లిస్ట్ డిస్ప్లే లో పేర్కొన్న విధంగా చికిత్సకు రుసుము తీసుకోవాలన్నారు.


టీ-మీడియా
2 మంగళవారం 29.04.2025 మెయిన్

# ప్రైవేట్ ఆస్పత్రులు ఇష్టానుసారం

- జీవో 135 నిర్లక్ష్యం
- పట్టించుకోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ

Tmedia epaper Main APL-29-2025
https://epaper.tmedia.net.in/clip/35257



# వాట్సాప్ వైద్యం

## గర్భంలోనే కవలలు మృతి

## ప్రైవేటు ఆసుపత్రి వైద్యురాలి నిర్వాకం




**టి మీడియా,మే6, హైదరాబాద్ బ్యూరో :**
ఆసుపత్రికి వచ్చిన గర్భిణీకి వైద్యం చేయాలని నర్సుకు ఎక్కడో ఉన్న వైద్యురాలు వాట్సాప్? ద్వారా సూచించడంతో వైద్యం వకటించి గర్భంలోనే కవలలు మృతి చెందిన ఘటన రంగారెడ్డి జిల్లాలో జరిగింది. పెళ్లైన ఏడేళ్ల తర్వాత సంతానం కలుగుతుందని ఆనందపడ్డ ఆ తల్లిదండ్రులకు గర్భశోకాన్ని మిగిల్చింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం

**వాట్సాప్‌లో డాక్టర్ సూచనలతో**

ఇబ్రహీంపట్నం మండలం ఎల్మినేడు గ్రామానికి చెందిన బుట్టి గణేశ్?, కీర్తిలకు ఏడేళ్ల కిందట పెళ్లి జరిగింది. ఈ దంపతులకు సంతానం కలగక పోవడంతో ఇబ్రహీంపట్నంలోని విజయలక్ష్మి ఆసుపత్రిలో డాక్టర్? అనూషారెడ్డి దగ్గర వైద్యం చేయించుకున్నారు. ఈ క్రమంలో ఐదు నెలల గర్భిణిగా ఉన్న కీర్తికి ఆదివారం రాత్రి నొప్పులు వచ్చాయి. దీంతో కుటుంబ సభ్యులు ఇదే ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆ సమయంలో డాక్టర్? అందుబాటులో లేరు. డాక్టర్?కు ఫోన్? చేశారు. ఆమె వాట్సాప్?లో చేసిన సూచనల మేరకు నర్సు, గర్భిణి కీర్తికి ఇంజక్షన్లు ఇచ్చి చికిత్స చేశారు. వైద్యం వికటించి గర్భంలో ఉన్న ఇద్దరు మగ శిశువులు మృతి చెందారు.

**డబ్బులు చెల్లించాలని డిమాండ్**

అనంతరం చికిత్సకు రూ.30వేలు చెల్లించాలని బాధితులను ఆసుపత్రి యాజమాన్యం డిమాండ్ చేసింది. మీ నిర్లక్ష్యం వల్లే కవల శిశువులు మరణించారు. పైగా మమ్మల్నే డబ్బులు చెల్లించమంటున్నారు అంటూ బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. ఇప్పటికే సంతానం కోసం రూ.15 లక్షల వరకు ఖర్చు చేశామని, కవల పిల్లలు పుడుతున్నారని తెలిసి సంతోషంగా ఉన్న సమయంలో ఇలా వైద్యురాలి నిర్లక్ష్యంతో దారుణం జరిగిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆసుపత్రి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వైద్యాధికారి వెంకటేశ్వరరావు వచ్చి వివరాలు తెలుసుకుని ఆసుపత్రిని సీజ్? చేశారు. కీర్తి భర్త గణేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆసుపత్రిపై కేసు నమోదు చేసినట్లు సీఐ జగదీశ్? తెలిపారు.

# అప్పులు తప్పుల గురించి తెలియాలి కదా?

- మంత్రి శ్రీధర్ బాబు

**టి మీడియా,మే6, హైదరాబాద్:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ముక్కు సూటి మనిషి అని.. గత ప్రభుత్వం చేసిన తప్పుల అప్పుల వల్ల ఇబ్బంది పడుతున్నామని ముఖ్యమంత్రి మాట్లాడారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మీడియాతో మంత్రి చీట్‌చాట్ నిర్వహించారు. బీజేపీ వాళ్లు దిగి పోండి అంటున్నారు.. బీజేపీ కేంద్రం లో పాలన చేతకాక పోతే దిగిపోవాలని అంటున్నారు. మరి పెహల్గం వైఫల్యంకి ఎవరు దిగిపోవాలి, మోడీ దిగిపోవాలని,మేము అన్నామా!బీజేపీ ఇచ్చిన ఒక్క హామీ అయినా నెరవేర్చారా..? మోడీ విదేశాలకు పోతే.. లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ఒకరిద్దరు బెదిరించినట్టు మాట్లాడా రు .. దానికి



హార్ట్ అయ్యి ఉంటారన్నారు. హెలికాప్టర్ ప్రభుత్వం అద్దెకు తీసు కుందని.. మంత్రులు జిల్లాలు తిరిగితే%ా% కార్ల కంటే హెలికాప్టర్ ఖర్చు తక్కువన్నారు. ఇప్పుడున్న హెలికాప్టర్ గత ప్రభుత్వం హయంలోనే అద్దెకు తీసు కున్నారని. వాళ్లు తిరగకుం డా రెంట్ కట్టారని చెప్పారు.సీఎం ఆవేదనతో మాట్లా డటానికి గల కారణాన్ని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు.ప్రజా సంక్షేమం కోసం ఆలోచించి మాట్లాడారు సీఎం. చిన్నా భిన్నం చేసిన ఆర్థిక విధానం చూసి ఆవేదనతో మాట్లా డారు. నేను ఇచ్చిన మాట ప్రకారం అన్ని పనులు చేయాలి %ా% డబ్బులు లేవు అనే ఆవేదన సీఎం లో ఉంది. బీఆర్ఎస్ వాళ్లకు పేగు బంధం ఉంటే%ా% జీతాలే సరిగా వేయలేదు. వాళ్లకు ప్రేమ ఉన్నట్టా..? మేం రాగానే డీఏ ఇచ్చాం. వాళ్ళలాగా మేము వదిలేయలేదు. కార్పొరేషన్ పేరుతో తెచ్చిన అప్పులు కూడా ప్రభుత్వమే కడుతుంది. కేటీఆర్.. ప్రభుత్వం చేసిన అప్పుల గురించే మాట్లాడుతున్నా రు" వాళ్లు చేసే తప్పుల గురించి మాట్లాడటం లేదు అని మంత్రి శ్రీధర్ బాబు వాక్యానించారు.తెలంగాణ రాష్ట్రాన్ని దివాళ తీయించింది కెసిఆర్ కాదా?అని ఆయన ప్రశ్నించారు.దాని నుంచి బయట పడేసే పనిలో మేమున్నామని, మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. "సెక్రటేరియట్ హెూం ఐతే.. వాళ్ళు ఉండేది ఫార్మ్ హౌసా..? ఉద్యోగస్తులు మా సోదరులు.. మా మిత్రులే. ఆలస్యం అయినా.. అన్ని సమస్యలు పరిష్కారం చేస్తాం. తెలంగాణ లోనే కాదు..దేశ వ్యాప్తంగా ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది. అయినా.. వనరులు పెంచి.. నిధులు తెచ్చే పనిలో ఉన్నాం. లక్ష కోట్లు తెచ్చు కాళేశ్వరంలోనే పెట్టారు కేసీఆర్. గత ప్రభుత్వం చేసిన దివాలా ఈ వ్యవస్థ గురించి ప్రజలకు తెలియాలి అని చెప్పారు. అప్పుల గురించి ప్రజలకు తెలియాలి కదా?చెప్పకపోతే ఎలా?రిటైర్మెంట్ ఉద్యోగుల బెనిఫిట్ ఇవ్వలేక.. కేసీఆర్ ఉద్యోగుల పదవి కాలాన్ని పెంచారు. కానీ మేము యువతకు ఉద్యోగాలు ఇవ్వాలనే ఆలోచనతో ఉన్నాం.అని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మవోయిస్టుల ఎన్‌కౌంటర్లపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందిం చారు. మావోయిస్టుల తో మా కుటుంబానికి అన్యాయం జరిగింది. కానీ ఇంకో కుటుంబానికి అన్యాయం జరగొద్దు అనేది మా ఆలోచన. శాంతి చర్చలు కోరడం తప్పు కాదు. మా ప్రభుత్వమే గతంలో మావోయిస్టుల తో చర్చ చేసిందని గుర్తు చేశారు.

# అమరావతిలో భూ కేటాయింపులు

## సీఆర్డీఏ సమావేశంలో నిర్ణయం

**టి మీడియా,మే6,అమరావతి :**
సీఆర్డీఏ 47వ అథారిటీ సమావేశం జరిగింది. అంతకు ముందుగా జీవోఎం కూడా సమావేశమై రాజధానిలో భూ కేటాయింపులపై నిర్ణయం తీసుకుంది. రూ.514 కోట్లతో గెజిటెడ్ అధికారుల నివాస భవనాల నిర్మాణం చేపట్టనుంది. అలాగే అక్కడ అదనపు మౌలిక సదుపాయాలు కల్పన కోసం 194 కోట్లకు సీఆర్డీఏ అథారిటీ అనుమతి ఇచ్చింది. 9 టవర్?ల నాన్ గెజిటెడ్ అధికారుల నివాసాలు, మౌలిక సదుపాయాలకు 517 కోట్లతో టెండర్?లకు అనుమతి ఇచ్చింది. మొత్తంగా 1732.31 కోట్లకు అనుమతి ఇచ్చారు.15 ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం కోసం అనుమతి ఇచ్చారు. 494 కోట్లతో పనులు చేపట్టేందుకు సీఆర్డీఏ అనుమతి ఇచ్చింది. 3.5 కిలోమీటర్ల %జు%3 ఎలివేటెడ్ రోడ్డుకు, %జు%15 రహదారులను జాతీయ రహదారికి అనుసంధానం కోసం 70 కోట్ల రూపాయలు కేటాయించారు. %జు%13 రహదారులను జాతీయ రహదారికి అనుసంధానం కోసం 387 కోట్ల రూపాయలతో పనులు చేపట్టేందుకు అనుమతి ఇచ్చింది. జీవోఎంలోనూ వివిధ సంస్థలకు భూ కేటాయింపులు చేస్తూ నిర్ణయించింది.లా యూనివర్సిటీకి 55 ఎకరాలు, క్వాంటం వ్యాలీకి 50 ఎకరాలు, బసవతారకం ఆస్పత్రికి అదనంగా 6 ఎకరాలు కేటాయించింది. గతంలో ఈ సంస్థకు 15 ఎకరాలు కేటాయింపు చేసింది. ఆదాయపు పన్ను శాఖకు 0.78 ఎకరాలు, రెడ్ క్రాస్ సొసైటీకి 0.78, కోస్టల్ బ్యాంకుకు 0.40 ఎకరాల కేటాయించారు. ఐఆర్?సీటీసీకి ఎకరా భూమి కేటాయిస్తూ నిర్ణయించారు. ఇవాళ 7 సంస్థలకు భూ కేటాయింపులు చేస్తూ మంత్రుల కమిటీ నిర్ణయం తీసుకుంది. గతంలో 64 సంస్థలకు భూ కేటాయింపులు జరిగాయి. ఇప్పటి వరకూ 1050 ఎకరాల మేర భూ కేటాయింపులు రాజధాని ప్రాంతంలో జరిగాయని మంత్రి నారాయణ వెల్లడించారు.





# మస్తర్ మాదే, వేలిముద్రా మాదే

## ఉపాధి పనుల్లో భారీగా అక్రమాలు

**టి మీడియా, మే 6,తోట్లవల్లూరు :** కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలంలో జరుగుతున్న ఉపాధి పనుల్లో పలు అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. ఓ గ్రామానికి చెందిన క్షేత్ర సహాయకుడు మండల పరిషత్ కార్యాలయంలో కూర్చుని ఉపాధి కూలీల మస్తర్లు వేయడం వివాదాస్పదమైంది. మండలంలోని భద్రిరాజుపాలెం గ్రామానికి చెందిన క్షేత్ర సహాయకుడు సోమవారం మస్తర్లలో నిశాని ఉన్న పేర్లకు వేలిముద్రలు స్వయంగా వేశారు.ఈ తంతు చూసిన కొంతమంది విలేకరుల దృష్టికి తీసుకువచ్చారు. ఉపాధి పనులు చేసిన కూలీలతో వేలిముద్రలు వేయించకుండా మీరే వేలిముద్రలు ఎందుకు వేస్తున్నారని ఫీల్డ్ అసిస్టెంట్ కిరణ్‌కుమార్‌ని ప్రశ్నించగా నిశానికి తామైనా వేలిముద్రలు వేయవచ్చని తెలిపారు.

### బినామీలతో నిశాని పేర్లతో మస్తర్లు

మండలంలో అందరూ ఇలానే చేస్తారని చెప్పారు. గ్రామంలో ఉపాధి హామీ కింద 276 మంది కూలీలతో చేయించారు. 32 పనులు ప్రారంభించి సగం కూలీలతో చేయించారు. మిగతా పనులు చేయకుండానే బినామీలతో నిశాని పేర్లతో మస్తర్లు వేసుకుని డబ్బులు దోచుకుంటున్నారని ఉపాధి కూలీలు ఆరోపిస్తున్నారు. తమకు మాత్రం పనులు కల్పించడం లేదని లక్ష్యం మాత్రం పూర్తవుతోందని చెబుతున్నారు. ఉపాధి హామీ పనుల్లో అక్రమాలు బహిరంగానే జరుగుతున్నా అధికారులు చర్యలు తీసుకోకుండా వదిలేయడంలో అంతర్యం ఏమిటో అని విమర్శిస్తున్నారు.

### సస్పెండ్ చేసినా మారని తీరు

గతంలో ఉపాధి హామీ మస్తర్లలో అక్రమాలకు పాల్పడ్డారని కిరణ్‌కుమార్‌ని విధుల నుంచి సస్పెండ్ చేశారని, మళ్లీ స్థానిక నాయకుల ఒత్తిడితో విధుల్లో చేరారని అధికారులు బహిరంగానే చెబుతున్నారు. పై విషయాలపై ఉపాధి హామీ టీఏ, ఇన్‌ఛార్జి ఈసీ విజయభాస్కరరెడ్డిని కోరగా ఉపాధి పనులు చేసిన కూలీల వేలిముద్రలు ఫీల్డ్ అసిస్టెంట్ వేయకూడదని తెలిపారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మండల / నియోజక వర్గం /
జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...

# సుప్రీంకోర్టు జడ్జీల ఆస్తులు వెల్లడి

## వెబ్‌సైట్‌లో వివరాలు

**టి మీడియా,మే6,ఢిల్లీ:**
న్యాయ వ్యవస్థలో పారదర్శకతను పెంపొందించే దిశలో న్యాయమూర్తుల ఆస్తుల వివరాలను సుప్రీంకోర్టు వెల్లడించింది. న్యాయమూర్తులు స్వయంగా ఇచ్చిన ఆస్తుల వివరాలను సర్వోన్నత న్యాయస్థానం తన వెబ్‌సైట్‌లో ఉంచినట్లు వివరించింది. త్వరలో రిటైర్ కానున్న చీఫ్? జస్టిస్ సంజీయ్ ఖన్నాకు 55 లక్షల 75వేల రూపాయల ఫిక్సిడ్ డిపాజిట్లు, రూ.14,000 విలువైన షేర్లు ఉన్నట్లు తెలిపింది. దక్షిణ ఢిల్లీలో మూడు పడక గదుల ఫ్లాట్, కామన్ వెల్త్ విలేజ్‌లో నాలుగు పడక గదుల ఫ్లాట్, హిమాచల్ ప్రదేశ్‌లోని డల్హౌసీలో ఇల్లు ఉన్నట్టు తెలిపింది. 250 గ్రాముల బంగారం, 2 కిలోల వెండి ఆభరణాలు, మారుతి స్విఫ్ట్ కారు ఉన్నట్టు వివరించింది. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్?లో కోటి 6 లక్షలు, జీపీఎఫ్?లో కోటి 77 లక్షలు, రూ.29,625 ఎల్ ఐ సి మనీ బ్యాక్ పాలసీ వార్షిక ప్రీమియం ఉన్నట్టు వెల్లడించింది.ఈ నెల 13న ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్న న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ బ్యాంకుల్లో 19.63 లక్షలకుపైగా నగదు, రూ.5.25 లక్షల విలువైన బంగారు ఆభరణాలు వెల్లడించింది. మహారాష్ట్ర అమరావతిలో తన తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన ఇల్లు, ముంబయి, ఢిల్లీలో ఫ్లాట్లు ఉన్నట్టు తెలిపింది. ఆయన భార్య వద్ద రూ.29.70 లక్షల విలువైన ఆభరణాలు, రూ.61,320 నగదు డిపాజిట్ ఉన్నాయని వివరించింది.కాగా, ఈ ఏడాది నవంబర్ 24న భారత ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించనున్న జస్టిస్ సూర్యకాంత్‌కు నాగ్?పూర్, అమరావతిలో వ్యవసాయ భూములు ఉన్నట్టు పేర్కొంది. చండీగఢ్ సెక్టార్ 10లో ఇల్లు, పంచకులాలో 13 ఎకరాల వ్యవసాయ భూమి, గురుగ్రామ్?లో ఒక ప్లాట్ ఉన్నాయని జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు. రూ.4.11 కోట్ల విలువైన స్థిర డిపాజిట్లు, 100 గ్రాముల విలువైన బంగారు ఆభరణాలు, మూడు విలువైన గడియారాలు ఉన్నాయని చెప్పారు. మరో న్యాయమూర్తి జస్టిస్ కేవీ విశ్వనాథన్‌కు రూ.120 కోట్లకు పైగా పెట్టుబడులు, ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ డెవలప్‌మెంట్ ఏరియా, గుల్‌మోహర్ పార్క్‌లో పలు ఆస్తులు, తమిళనాడులోని కోయంబత్తూరులో ఒక అపార్ట్‌మెంట్ ఉన్నట్లు తెలిపింది.ఈ వెబ్‌సైట్‌లో న్యాయమూర్తుల ఆస్తుల ప్రకటనే కాకుండా హైకోర్టులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఎంపిక ప్రక్రియ, హైకోర్టు కొలీజియానికి అప్పగించిన బాధ్యతల వివరాలు సహా ఇతర సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు సుప్రీం కోర్టు పేర్కొంది. కాగా సుప్రీంకోర్టులోని మొత్తం 33 న్యాయమూర్తుల్లో ఇప్పటివరకు 21 మంది తమ ఆస్తుల వివరాలను వెల్లడించారు. ఇటీవల ఢిల్లీ హైకోర్టు జడ్జిగా విధులు నిర్వహించిన జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో భారీ మొత్తంలో నగదు లభ్యమైంది. ఈ ఆరోపణలతో న్యాయవ్యవస్థ విశ్వసనీయతపై అనుమానాలు రేపిన నేపథ్యంలో న్యాయమూర్తులు ఈ నిర్ణయం తీసుకున్నారు.



# ధాన్యం కొనుగోలు చేయని అధికారులు

## - అకాల వర్షాలతో ఆందోళనలో రైతులు

**టి మీడియా, మే 6, పశ్చిమ గోదావరి :** రబీ సీజన్?లో వరి పంట దిగుబడులు ఆశాజనకంగా ఉండటంతో ఆనందపడిన రైతులకు అకాల వర్షాలు తీరని వేదనను మిగిల్చాయి. ధాన్యం సేకరణ లక్ష్యం పూర్తయిందంటూ అధికారులు చేతులెత్తేయడం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా రైతులను నిలువునా ముంచేసింది. కొనుగోళ్లు పూర్తిగా నిలిచిపోవడంతో ధాన్యపురాశులు, బస్తాల రూపంలో ఎక్కడికక్కడ కల్లాల్లో ఉండిపోయాయి. ఫలితంగా జిల్లా వ్యాప్తంగా ఆదివారం కురిసిన భారీ వర్షానికి మొత్తం తడిసిపోయాయి. తడిసిన ధాన్యాన్ని రైతులు మరోసారి ఆరబెడుతుండగా క్షణక్షణం మారుతున్న వాతావరణం పరిస్థితులపై రైతులకు కంటిమీద కునుకులేకుండా పోతోంది.పశ్చిమ గోదావరి జిల్లాకు సంబంధించి రబీ సీజన్‌లో దాదాపు 2.20 లక్షల ఎకరాల్లో రైతులు వరిని సాగు చేశారు. దిగుబడి బాగుండటంతో 9 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అధికారులు అంచనా వేశారు. 6 లక్షల టన్నుల సేకరణకు తొలుత అనుమతి లభించగా మరో లక్షా 88 వేల టన్నుల ధాన్యాన్ని అదనంగా సేకరించేందుకు అధికారులు ప్రభుత్వ అనుమతి కోరారు. జిల్లా వ్యాప్తంగా గత రెండు వారాలుగా అన్ని మండలాల్లోనూ కోతలు ముమ్మరంగా సాగుతుండగా ఆదివారానికి 1.32 లక్షల ఎకరాల్లో నూర్పిళ్లు పూర్తయ్యాయి. 5.5 లక్షల టన్నుల ధాన్యం ఒడ్డుకు చేరింది.ఏలూరు జిల్లా వ్యాప్తంగా రబీలో 3.53 లక్షల టన్నుల దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేయగా 2 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరణ లక్ష్యంగా నిర్ణయించారు. అయితే లక్ష్యం పూర్తయిందంటూ అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడంతో వేల టన్నుల్లో ధాన్యం ఎక్కడికక్కడ నిలిచిపోయింది.



### రైతులకు వేదన

అధికారులు కొనుగోళ్లు నిలిపేయడం అకాల వర్షంతో ధాన్యం బస్తాలు తడిచిపోయి ఏం చేయాలో తెలియక రైతులు దిక్కుతోచని స్థితిలో బిక్కుబిక్కుమంటున్నారు. పది రోజుల క్రితమే ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉన్నప్పటికీ రైతు సేవా కేంద్రాల చుట్టూ తిరిగినా సంచులు దొరకలేదని, తీరా సంచులు తెచ్చి ధాన్యం ఎత్తితే ఇప్పుడు లక్ష్యం పూర్తయిదంటూ అధికారులు కొనుగోళ్లు నిలిపివేయడంపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారుల తీరువల్లే ధాన్యం వర్షార్పణమైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే తడిసిన ధాన్యాన్నిఆరబెట్టుకుంటూ బస్తాలకు ఎత్తి దాన్ని కాపాడుకునేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్న రైతులను మారుతున్న వాతావరణం కలవరపెడుతోంది. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టేందుకు ఎకరాకు అదనంగా 3 వేలు ఖర్చు చేయాల్సి వస్తోందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా 18 మండలాల్లో ధాన్యం సేకరణ లక్ష్యం పూర్తయిందంటూ కొనుగోళ్లు నిలిచిపోగా వేలాది టన్నుల ధాన్యం ఇప్పటికీ కల్లాలు, రోడ్ల వెంబడి ఉండిపోయిందని అన్నదాతలు వివరిస్తున్నారు. ప్రభుత్వమే తడిచిన ధాన్యం కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులంతా విజ్ఞప్తి చేస్తున్నారు.